జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, మార్చి 31, 2026 పేజీలు:8







## డ్రగ్స్ రహిత సమాజాన్ని
# నిర్మిద్దాం

**చెడు వ్యసనాలను దూరంగా తరిమేద్దాం**
**జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ డాక్టర్ వినీత్**




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30 (ప్రజా జ్యోతి)**

డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి సమాజాన్ని విముక్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ లు పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలల విద్యార్థులతో కలిసి చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల నుండి మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెట్రో ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ఈగల్స్ ఫోర్స్/ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో

-మిగతా 2లో..

## మాదకద్రవ్యాలపై విస్తృత
# అవగాహన కార్యక్రమాలు

**64 గ్రామాల్లో ర్యాలీలు, సదస్సులు -యువతకు హెచ్చరికలు, జాగృతి పిలుపు**




2 లో

## సమస్యల పరిష్కారం కోసమే
# ప్రజావాణి

**-నేటి ప్రజావాణికి 41 దరఖాస్తులు**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



2 లో

## కుల ఆధారిత వివక్షలు ఇప్పటికీ
# పూర్తిగా తొలగిపోలేదు

**-ఎస్సీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు**
**-ఏమి తినాలో ఎక్కడకు వెళ్లాలో ఎవరు ఏ విశ్వాసంలో ఉండాలో అవి కూడా మీరే నిర్ణయిస్తారా**
**-రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్న కోర్టు తీర్పు పై ఫైర్ అయిన మందకృష్ణ మాదిగ**




అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 30: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..సమాజంలో కొనసాగుతున్న కుల ఆధారిత వివక్షలు ఇప్పటికీ పూర్తిగా తొలగిపోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు వారి సామాజిక,ఆర్థిక అభివృద్ధికి కీలకమని, వాటిని బలహీనపరచే ప్రయత్నాలు సరైనవి కావని స్పష్టం చేశారు. కుల వ్యవస్థనే సమాజంలో అసమానతలకు మూలకారణమని దానిని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల ఎస్సీ హోదా రద్దుపై వస్తున్న ప్రచారాలు ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఇటువంటి వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా

-మిగతా 2లో..

# మాదకద్రవ్యాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

మహబూబ్‌నగర్, మార్చి 30 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లాలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై సోమవారం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జిల్లాలోని 16 మండలాల్లో ప్రతి మండలానికి నాలుగు గ్రామాల చొప్పున మొత్తం 64 గ్రామాల్లో ర్యాలీలు, మానవహారాలు, అవగాహన సదస్సులు చేపట్టారు.

ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైన కార్యక్రమాల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై వివరణలు ఇచ్చి ప్రజల్లో చైతన్యం కల్పించారు.

మహబూబ్‌నగర్ పట్టణంలోని బృందావన్ గార్డెన్ మరియు జేపీఎన్‌సీఈ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ దరావత్ జానకి, తెలంగాణ ఈగల్ ఫోర్స్ అదనపు ఎస్పీ కృష్ణమూర్తి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్, డీఈఓ ప్రవీణ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ అధికారి జరీనా తదితరులు పాల్గొన్నారు. సుమారు 2000 మంది విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు కాబట్టి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. పిల్లల వ్యక్తిత్వ వికాసం కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ యువత జీవితాలను నాశనం చేసే ప్రమాదకర వ్యసనమని హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. "నో స్మోకింగ్ -- నో డ్రింకింగ్ -- నో డ్రగ్స్" నినాదాన్ని ప్రతి యువకుడు ఆచరించాలని సూచించారు. తెలంగాణ ఈగల్ ఫోర్స్ అధికారులు డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజల సహకారంతోనే ఈ సమస్యను పూర్తిగా అరికట్టవచ్చని తెలిపారు.



జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. జడ్చర్ల మండలంలో ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్వామి నారాయణ గురుకుల్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి సుమారు 500 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు.

సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు కోరారు. టోల్ ఫ్రీ నంబర్లు:
1908, 112, వాట్సాప్: 87126 71111
ఇమెయిల్:ంఅఖిఎష్ట్రశీ-ష్ట్రఎసవ్ంజూశీశ్రీఅఎవ.స్త్రశీజ.ఱఅ
జిల్లా కంట్రోల్ రూమ్: 8712659360
లకు అందించిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, విశ్వసనీయ సమాచారం ఇచ్చిన వారికి తగిన ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసమే

# ప్రజావాణి

నాగర్ కర్నూల్ మార్చ్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాలసముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జీవి శ్యాంప్రసాద్ లాల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం అవ్వడానికే ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని ఆ దిశగా చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 41 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో
పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

భాగంగా బాలల సంరక్షణ -- మాదకద్రవ్యాల నివారణ (మాదకద్రవ్యాలకు వద్దు చెప్పండి) అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ , ఎస్పీ లు విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే ప్రొజెక్టర్ ద్వారా షార్ట్ ఫిలిం వీడియోలు ప్రదర్శిస్తూ మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యత వహించాలన్నారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్నారని, వాళ్ళు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత స్థాయిలో నిలవాలని సూచించారు. దేశం మనదే.. తేజం మనదే.. ఎగురుతున్న జెండా మనదే అనే దేశ భక్తి గీతం మాదిరిగా .. ఊరు మనదే .. జిల్లా మనదే.. రాష్ట్రం మనదే.. అన్నట్లు మనం డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... స్టేట్ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ ూాణఱూ సందీప్ శాండిల్య ఖూా ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ వ్యతిరేకంగా విస్తృతంగా దాడులు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా నేడు

డ్రగ్స్ అనేవి ఒక విధంగా టెర్రరిస్టులాంటివని, ఇవి దేశ భవిష్యత్తును నాశనం చేసే మహమ్మారిగా మారాయని తెలిపారు. యువత ఎక్కువగా ఉన్న భారతదేశాన్ని బలహీనపరచేందుకు డ్రగ్స్‌ను ఒక ఆయుధంగా ఉపయోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని హెచ్చరించారు.

ఒక దేశాన్ని నాశనం చేయాలంటే అణుబాంబులు అవసరం లేదని, ఆ దేశ యువతను చెడు మార్గంలోకి నెట్టేస్తే చాలు అని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే యువత భవిష్యత్తు పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోతుందని, అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు.

ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగం చేస్తున్నట్లు గమనించినట్లయితే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా డయల్ 100 కు వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

డ్రగ్స్‌ను ఒక్కసారి తాకితే జీవితాంతం దాని ప్రభావం ఉండే ప్రమాదం ఉందని, అందువల్ల యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ సమాజాన్ని కాపాడే యోధులుగా మారాలని పిలుపునిచ్చారు.

అనంతరం డ్రగ్స్ వ్యతిరేక వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, అందరూ కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

అనంతరం విద్యార్థులకు క్రీడా సామాగ్రీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈగల్స్ ఫోర్స్ ఋూ పుష్పన్ కుమార్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఐవీూా జయచంద్రమోహన్, ూా మెగా గాంధీ, ఎక్సైజ్ సీఐ అనంతయ్య, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, నరేష్, గాయత్రి, కృష్ణ చైతన్య, గురవయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల ఆధారిత వివక్షలు ఇప్పటికీ పూర్తిగా తొలగిపోలేదు

ఉన్నాయని విమర్శించారు. సమానత్వం సాధించాలంటే కుల వివక్షలపై గట్టి పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ఎస్సీ హోదా రద్దు చేయడం కాదు, కుల వ్యవస్థను రద్దు చేయండి. ఎస్సీల మత స్వేచ్ఛను హరించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం మరియు వివక్షతకు ప్రతిరూపం. కుల వివక్షతను రూపుమాపడం చేతకానప్పుడు కుల వ్యవస్థను రద్దు చేయండి. ఓసి, బిసి క్రైస్తవులకు లేని నిబంధనలు ఎస్సీలకు మాత్రమే ఎందుకు ?క్రైస్తవాన్ని ప్రచారం చేసే మత ప్రచారకులంతా అగ్రకులాలే. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,15 మరియు 25 కు పూర్తి విరుద్ధం.

హిందూ దేవాలయాలలోకి రావద్దు, ఇంకో మతంలోకి వెళ్ళద్దు అని దళితులకు ఆంక్షలు పెట్టడం దుర్మార్గం. ఏమి తినాలో, ఎలా ఉండాలో, ఎక్కడికి వెళ్ళాలో, ఏ విశ్వాసాలు పాటించాలో మీరే నిర్ణయిస్తారా ?దళితులు గొర్రెలుఅనుకుంటున్నారా ఇకపై చెల్లవు.

గాంధీ మరియు గాంధీ అనుచరుల కుట్రల వల్ల దళిత క్రైస్తవులు హక్కులు కోల్పోయారు. గాంధీ కుట్రల వల్ల దళితులు కమ్యునల్ అవార్డును మరియు మత స్వేచ్ఛ హక్కులను కోల్పోయారు. రాజ్యాంగ సమయంలో క్రైస్తవులకు ప్రాతినిధ్యం వహించింది అగ్రకులాలే. అందువల్లనే దళిత క్రైస్తవుల హక్కులపై వాళ్ళు మాట్లాడ లేదు. క్రైస్తవంలోకి వెళితే బ్రాహ్మణుల రెడ్డిల కమ్మల, వెలమ కులస్తుల సామాజిక హోదా మారనప్పుడు దళితుల ఎస్సీ హోదా ఎందుకు మారుతుంది.? క్రైస్తవంలోకి మారిన అగ్రకులాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పొందుతున్నప్పుడు క్రైస్తవంలోకి మారిన దళితులు ఎస్సీ రిజర్వేషన్లు ఎందుకు పొందకూడదు? క్రైస్తవంలోకి వెళ్ళినంత మాత్రాన దళితుల సామాజిక స్థితిగతులు మారవని డా. అంబేద్కర్ 1937లోనే స్పష్టం చేశారు. దళిత క్రైస్తవులు ఆత్మగౌరవానికి సామాజిక హక్కులకు దూరం అయ్యారని అంబేద్కర్ ఆవేదన చెందాడు. కుల వ్యవస్థ అన్ని మతాలను ప్రభావితం చేస్తుంది. కుల వ్యవస్థ వల్ల దళితులు పశువుల కన్నా హీనంగా చూడబడ్డారు. కుల వ్యవస్థ వల్లనే హిందూ మతం ప్రపంచ వ్యాప్తంగావిస్తరించలేకపోయింది. క్రైస్తవం ఇస్లాం ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపుతుంటే హిందూ మతం ఎందుకు ప్రభావం చుపెట్టలేకపోతుందో ఆలోచించి లోపాలు సరి చేసుకోవాలి. అఖండ భారత్ నుండి ప్రస్తుత భారత్ మిగిలింది కుల వ్యవస్థ ఇలాగే కొనసాగితే ప్రస్తుత భారత్ కూడా మిగలదేమో అని ఆందోళనగా ఉంది.

అందుకే కుల వ్యవస్థను రద్దు చేయాలి. హిందూ దేవాలయాలు అందరివి అయినప్పుడు బ్రాహ్మణులు మాత్రమే పూజారులుగా ఎందుకు ఉండాలి.? అయోధ్య మొదలుకొని అన్ని దేవాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను పూజారులుగా నియమించాలి రాముడికి శ్రీ కృష్ణుడికి తోడుగా యుద్ధంలో నిలిచింది దళితులు, గిరిజనులు మరియు బీసీలే కానీ బ్రాహ్మణులు కాదు. అందువల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలె దేవాలయాల్లో పూజారులుగా ఉండాలి. 1956 లో సిక్కు దళిత క్రైస్తవులకు 1990 లో బౌద్ధ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించినట్లుగానే దేశ వ్యాప్తంగా దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలి. దళిత క్రైస్తవులు అంబేద్కర్ నెల్సన్ మండేలా మార్టిన్ లూతర్ కింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాలి.

ప్రార్థనలు మాత్రమే కాదు పోరాటం కూడా దళిత క్రైస్తవులు చేయాలి.

దళిత క్రైస్తవులు పోరాటం చేస్తే ఎమ్మార్పీఎస్ వారికి ఎప్పుడు అండగా ఉంటుంది మందకృష్ణ మాదిగ తెలిపారు.

# సల్లేశ్వరం జాతరకు... "వ్యవధి పెంచాలి"

- తెలంగాణ అమర్నాథ్ యాత్రగా నామకరణం
- లక్షలాది భక్తులు వచ్చే అవకాశం
- ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలి
- బిజెపి నాయకుడు మండికారి బాలాజీ



**అచ్చంపేట మార్చి 30 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని లోతట్టు ప్రాంతంలో కొలువు దీరిన... సర్వేశ్వరం జాతర ఉత్సవాలకు ఫారెస్ట్ అధికారులు వారం రోజుల వ్యవధి ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ మంగ్యా నాయక్ డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలో బిజెపి నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అమర్నాథ్ యాత్రగా నామకరణం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పౌర్ణమి రోజు ప్రారంభం అయ్యే ఈ సలేశ్వరం జాతరకు పొరుగు రాష్ట్రాల నుంచి గాక తెలంగాణ రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ యాత్రలో పాల్గొంటారని.. భక్తుల రద్దీదృష్ట ఫారెస్ట్ అధికారులు మానవత్వ కోణంలో ఆలోచించి, మూడు రోజులు కాకుండా వారం రోజుల వ్యవధి ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులకు బిజెపి నేతలు కోరారు. అదే మాదిరిగా లక్షల్లో భక్తులు వచ్చే నేపథ్యంలో తొక్కిసలాట జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని తద్వారా భక్తుల దృశ్య వ్యవధి పెంచడం ద్వారా భక్తులు స్వేచ్ఛగా ఆ పరమ శివుడి దర్శనం చేసుకుంటారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. దట్టమైన కోర్ ఏరియాలో వెయ్యి అడుగుల లోతులో స్వయంభుగా వెలసిన శివుడు యాత్రకు ఆంక్షలు పెట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు. అదే విధంగా అనారోగ్యంగా ఉన్నవారు..ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తలు పాటిస్తూ... యాత్రలో పాల్గొనాలని భక్తులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు మొండికారి బాలాజీ, మంగ్యా నాయక్, పట్టణ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రంగినేని రవీందర్, బిజెపి జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు, అంతటి వెంకటేష్, శివచంద్ర గౌడ్ మాలిక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# గద్వాల-డోర్నకల్ రైల్వే లైన్ కు గ్రీన్ సిగ్నల్

### ఫైనల్ లోకేషన్ సర్వే పూర్తి
### రైలు కూత కోసం ఎదురుచూపు
### వనపర్తి ,నాగర్ కర్నూల్, జిల్లా ప్రజల హర్షం
### సింగోటం గ్రామం బిజెపి పార్టీ డిప్యూటీ సర్పంచ్ తమటం సాయి కృష్ణ గౌడ్

**కొల్లాపూర్ మార్చి 30 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వనపర్తి ,నాగర్ కర్నూల్, జిల్లాల ప్రజల చిరకాల వాంఛ తీరింది. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని మారుమూల ప్రాంతాలకు రైల్వే లైన్ సౌకర్యం కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారం గద్వాల జిల్లా నుంచి వయా వనపర్తి, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, మీదుగా సూర్యాపేట నల్గొండ జిల్లా వరకు ఈ రైల్వే లైన్ పనులు చేపట్టడానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి గ్రీన్ సిగ్నల్ తెలపడంతో, నాగర్ కర్నూల్ వనపర్తి కల్వకుర్తి.నియోజకవర్గాలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. కొల్లాపూర్ నియోజక వర్గం మండల పరిధిలో ఉన్న సింగోటం గ్రామ బిజెపి పార్టీ డిప్యూటీ సర్పంచ్ తమటం సాయి కృష్ణ గౌడ్ నివాసంలో ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో ముఖాముఖి,తెలంగాణ రాష్ట్రంలో రైల్వే నెట్వర్క్ వ్యవస్థను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్రాజెక్టులను ప్రకటించిన నేపథ్యంలో ఇందులో భాగంగానే డోర్నకల్ నుంచి గద్వాల వరకు 296 కిలోమీటర్ల మేర ఉత్త రైల్వే లైన్ నిర్మాణానికి ఫైనల్ లోకేషన్ సర్వే ఎఫ్ ఎల్ ఎస్ కేంద్ర మంజూరు చేసింది. సుమారు ఈ రైల్వే లైన్ నిర్మాణం పనుల కోసం 5,330 ఒట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ రైల్వే లైన్ సూర్యాపేట నల్గొండ వరకు చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో బిజెపి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తో పాటు నాగర్ కర్నూల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు. బిజెపి పార్టీ నాయకుడు, పోతుగంటి రాములు,



తదితర నాయకులు గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, కల్వకుర్తి నాలుగు నియోజకవర్గాలతో కూడిన పట్టణాలను అనుసంధానం చేస్తూ. ఈ రైల్వే లైన్ విస్తరణ పనులు తెలంగాణలో ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో చేపట్టడం వల్ల వెనుకబడ్డ పాలమూరు జిల్లా అన్ని రంగాలలో సస్యశ్యామలం కాబోతుందని చెప్పడంలో సందేశం లేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గణనీయంగా రవాణా సౌకర్యంతో పాటు వ్యాపార సౌకర్యం మెరుగుపడుతుందని ప్రజలు భావిస్తున్నారు. రైల్వే లైన్ నిర్మాణం కోసం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి తోపాటు బిజెపి నాయకులకు నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు ఎల్లేని సుధాకర్ రావు. కొల్లాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావుకు కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నారాయణపేట 23వ వార్డులో బోగస్ ఓట్లపై కలెక్టర్ కు ఫిర్యాదు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30 (ప్రజా జ్యోతి)**

నేడు వార్డు నెంబర్ 23 అభ్యర్థి మహమ్మద్ యూసుఫ్ తాజ్ నారాయణపేట కలెక్టర్ కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమంలో ఒక ముఖ్యమైన పిర్యాదు అందజేశారు.

మీకు తెలిసిందే నారాయణపేటలో కొన్ని నెలల క్రితం మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో వార్డు నెంబర్ 23 నుండి మహమ్మద్ యూసుఫ్ తాజ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఎన్నికలకు ముందే డాక్టర్ గారు బోగస్ ఓటర్లకు, ఫేక్ ఓటర్లకు వ్యతిరేకంగా స్వరం ఎలెవేత్తి ఆర్.డి.ఓ కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ గారికి పిర్యాదు చేశారు. వార్డు నెంబర్ 23లో ఉన్న ఓటర్లలో చాలా మంది పేర్లతో మరో వార్డులో ఓట్లు ఉన్నాయని, కొంత మంది మరణించిన వారి పేర్లతో ఓట్లు ఉన్నాయని తెలిపారు. అలాంటి 300 మంది ఫేక్ ఓటర్లు ఉన్నారని, వీరంతా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశారని, తన ఓటమిరేందుకు కారణమయ్యారని పిర్యాదు చేశారు. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న డాక్టర్ మహమ్మద్ యూసుఫ్ తాజ్ నేడు మరోసారి కలెక్టర్ గారికి పిర్యాదు చేశారు. అందులో ఉన్న బోగస్ ఓటర్లను తొలగించాలని, తప్పుడు ఓటర్లను చేర్చిన వారిపై చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా జరిపించాలని, ఓటర్ల జాబితాను పరిశీలించాలని కోశారు. కలెక్టర్ గారు ఈ పిర్యాదును సీరియస్ గా తీసుకుని, త్వరలోనే బోగస్ ఓటర్లను తొలగిస్తామని, ఓటర్ల జాబితాను సరిచేస్తామని హామీ ఇచ్చారు. వార్డు నెంబర్ 23 లో ఉన్న బోగస్ ఓటర్లను తొలగించేంత వరకు తాను పోరాడుతానని మహమ్మద్ యూసుఫ్ తాజ్ తెలిపారు.

## పౌర హక్కులకు భంగం కలిగించొద్దు



**చిన్నంబావి మార్చి 30 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చిన్నంబావి మండల తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ రామన్ గౌడ్ ఇంచార్జ్ ఎంపీడీవో రామస్వామి కొప్పునూరు బాలుర హాస్టల్ రవీందర్ రెడ్డి అన్నారు. చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ప్రతి దళిత బిడ్డ చదువుకోవాలని చదువుతూనే సమాజంలో గొప్ప గొప్ప స్థానాల్లో ఉండోచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,ఎంపీడీఓ, పోలీస్ సిబ్బంది ఉప సర్పంచ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదండాపూర్ నిర్వాసితులకు మరో 150 కోట్లు విడుదల

### ఆర్ & ఆర్ ప్యాకేజీ చెల్లింపులు 400 కోట్లకు చేరిక
### జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, మార్చి 30, ప్రజా జ్యోతి**

ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఆర్ & ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) ప్యాకేజీ కింద మరో ?150 కోట్లను విడుదల చేయడంతో మొత్తం చెల్లింపులు ?400 కోట్లకు చేరాయి. ఈ విషయాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడిస్తూ, నిర్వాసితుల పునరావాసానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గతంలో పరిహారం మొత్తాన్ని ?18 లక్షలకు పెంచిన నేపథ్యంలో అదనంగా చెల్లింపులు అవసరమయ్యాయని, ఇంకా ?338 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఈ మొత్తం కూడా త్వరలోనే, ముఖ్యంగా ఏప్రిల్ నెలలో విడుదల చేయించేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సమీక్షా సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించినట్టు గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ విడతల వారీగా నిధులు విడుదల చేయడం విశ్వసనీయతకు నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వాసితులు నిర్లక్ష్యానికి గురయ్యారని విమర్శిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది వ్యవధిలోనే గణనీయమైన నిధులు విడుదల చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుందని అన్నారు. నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లను త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు.



# దళితులపై దాడి చేసిన, హత్యాయత్నం, చేసిన వారందరినీ రిమాండ్ పంపి విచారణ జరిపించాలి

### జిల్లా కలెక్టర్ కు దళిత ప్రజా సంఘాల విజ్ఞప్తి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా వివిధ గ్రామాలలో దళితులపై దాడులు హత్యాయత్నాలు జరిగాయి. దళితుల తలలు పగలగొట్టి చంపడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఊరందరి ముందు దళితులను అవమానపరిచే సంఘటనలు జరిగాయి. వీటన్నింటిలోనూ ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం ఆయా గ్రామాలలో మెజిస్టియల్ విచారణ జరగలేదు. పోలీసులు కేసులు నమోదు చేసినప్పటికీ నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపలేదు. దీని ద్వారా జిల్లాలోని దళితులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని వెంటనే ఆయా సంఘటనలపై మెజిస్ట్రేల్ విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్కు దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక తరపున మెమోరడం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. నారాయణపేట పట్టణంలోని దళితుడైన కాశప్ప తల పగిలి రక్తస్రావమై హాస్పిటల్లో చావు బతుకుల మధ్య ఉన్నప్పటికిని నిందితులను అరెస్ట్ చేయకపోవడం రిమాండ్కు పంపకపోవడం విచారకరమైన విషయం గా ప్రజాసంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. చేగుంట గ్రామంలో మాజీ ఎంపీపీ లింగప్ప తలను పగలగొట్టి చంపడానికి ప్రయత్నం చేసిన నిందితులను అరెస్ట్ చేయలేదు రిమాండ్కు పంపకపోవడం అగ్రకుల నిందితుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే పద్ధతులను ప్రభుత్వం వ్యవహరించకూడదని



ప్రజా సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. మోమినాపురం సంఘటనలో నిందితులను అరెస్ట్ చేయడం పై ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో జరిగిన సంఘటన అన్నింటిలోనూ నిందితులను అరెస్ట్ చేయాలని రిమాండ్ పంపాలని, దళితులపై దాడులను అరికట్టాలని వారు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేస్తూ మెమోరండం ను ఏవో గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షురాలు జూ ఈశ్వరమ్మ. కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి చెంద్రశేఖర్. నాయకులు చంటి చేయూత స్వచ్ఛంద సంస్థ నాయకులు ౨ మాధవ్. ప్రజా కళ మండలి జిల్లా అధ్యక్షులు బంగారం. రమేష్. ఐదీూఖ జిల్లా నాయకులు చిన్నయ్య. నాయకులు చిన్ని కృష్ణ. సోఫి తదితరులు పాల్గొన్నారు

## దళితులపై దాడులకు పాల్పడుతున్న నిందితులపై చర్యలు తీసుకోండి.

### జిల్లా ఎస్పీనీ ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో వరుసగా జరుగుతున్న దళితులపై దాడులను అరికట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నారాయణపేట జిల్లా ఎస్పీనీ ఆదేశించారు.

జిల్లాలోని అమ్మిరెడ్డిపల్లి గ్రామంలో దళిత సర్పంచ్ దాసరి లక్ష్మి దంపతులను సీతారాముల కళ్యాణం నిర్వహించకుండా అడ్డుకున్న నిందితులను అరెస్ట్ చేయాలని, మోమిన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో దళిత విద్యార్థి ని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, ఎంపీపీ లింగన్న పై, నారాయణపేట పట్టణంలో బుడగ జంగాలపై జరిగిన దాడులకు పై రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్కు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ సోమవారం నాడు ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య వెంటనే జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి ఎస్సీ ఎస్టీ లపై జరుగుతున్న దాడులను



ఆరా తీశారు. జిల్లాలో వరుసగా దళితులపై దాడులు చేస్తున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని ఎస్పీని ఆదేశించారు. చట్టం అంటే నిందితులకు భయం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీని ఆదేశించారు. త్వరలో జిల్లాలో ఎస్సీ ఎస్టీ కమిషన్ పర్యటిస్తుందని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ తెలిపారు

# గ్రామీణ పంచాయతీ వర్కర్లకు షాక్ తొలగింపుల హెచ్చరికలతో కొత్త సర్పంచులు

**-కార్మికులను తొలగిస్తున్న కొత్త సర్పంచులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**

**-గ్రామపంచాయతీ కార్మికులకు పని గంటలు తగ్గించాలని కలెక్టర్ వినతి**

**గద్వాల ప్రజా జ్యోతి మార్చి 30:**

ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్ గ్రామపంచాయతీ వర్కర్స్ కి వేసవి కాలంలో పనిగంటలు తగ్గించాలని సోమవారంజిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ..జోగులాంబ గద్వాల జిల్లాలోని గ్రామపంచాయతీ వర్కర్లు 1200 మంది పైగా కార్మికులు ఉన్నారని గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులు వేసవికాలంలో ఎదుర్కొంటున్న సమస్యలు కలెక్టర్ దృష్టికి వారు తీసుకెళ్లారు. గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేసవి కాలంలో ఎండ ఎక్కువగా ఉండడం వలన కార్మికులు ఇబ్బంది పడుతున్నారు కావున కార్మికుల సమస్యలపై స్పందించి కార్మికులకు పని గంటలు తగ్గించి ఉదయం 5 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిచేయడానికి అనుమతి ఇవ్వగలరని కలెక్టర్ ను కోరారు. 15 సంవత్సరాల నుండి వారి గ్రామాలలో జీతాలు వచ్చిన రాకున్నా పనిచేస్తున్న కార్మికులను తొలగించి కొత్తవారిని పెట్టుకుంటామని కొత్తగా వచ్చిన సర్పంచ్లు బయందోళన చేస్తూ రాజకీయ ప్రలోభాలకు గురి చేస్తున్నారు అని తెలిపారు. అదేవిధంగా జీతాలు కూడా నేరుగా కార్మికుల అకౌంట్లలో జమ కావాల్సిందిగా కలెక్టర్ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లిదానయ్య,శ్రీనివాసులు, దేవరాజ్,ఎజికేల్ పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కలెక్టర్ కి వినతి

### -డాక్టర్.ప్రేమ్ కుమార్



**అలంపూర్ డివిజన్ ఇటిక్యాల మండలం (ప్రజా జ్యోతి) మార్చి 30:**
పిల్లిగుండ్లలో పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు.ఇళ్ల స్థలాలు,డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఎర్రవల్లి మండలం యక్తాపూర్ వ్యక్తి సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..గద్వాల జిల్లా కేంద్రంలో పిల్లిగుండ్ల కాలనిలో నివసిస్తున్న అత్యంత పేదరికం అనుభవిస్తూ ఇళ్ళ స్థలాలు కూడా లేక చిన్న చిన్న గుడిసెల్లో జీవిస్తున్నరు వీరికి ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చెయ్యాలని కలెక్టర్ కి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చి సొంత స్థలం లేక ఉన్నవాళ్ళు చాలా మంది ఉన్నారని వారిని ఆదుకోవాలని, వారిలో చాలా మందికి సరైన జీవనోపాధి కూడా లేదని అలాంటి వారిని కలెక్టర్ మీరే ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు.

## ప్రజావాణికి 45 ఫిర్యాదులు

### ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30( ప్రజా జ్యోతి)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం





**నార్కోటిక్ డిఎస్పి పురుషన్ ఎస్ఐ గాయత్రి నార్కోటిక్ సీఐ అనంతరం**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో విభాగంగా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని సమాజంలో మద్యం కాలుష్యం గంజాయి డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు యువత బానిసై వారి జీవితాలను కాదు యావత్తు కుటుంబాల తో పాటు సమాజాన్ని నాశనం చేసే పరిస్థితి ఉందన్నారు కాబట్టి నేటి యువత ఇలాంటి చెడు వ్యసనాల అయినా గంజాయి మద్యం డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా అడ్డుకునే బాధ్యత అందరి పైన ఉంటుందని దానిలో అందరూ భాగ్యస్వాములు కావాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు, గ్రామంలోని యువకులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి వారిచేత గంజాయి డ్రగ్స్ మద్యం సిగరెట్ మత్తు పదార్థాలకు గ్రామంలో లేకుండా చూస్తామని మేము బానిసలు కాము అని చెప్పి వారి చేత ప్రతిజ్ఞ చేయించారు , కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాస్ పోలీస్ కానిస్టేబుళ్లు ,రాజు ,సాయి ఆనంద్, శ్రీరామ్ పాల్గొన్నారు

# జీవో 98 అమలు చేయాలి



**చిన్నంబావి, మార్చి 30 (ప్రజాజ్యోతి)**
శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు శ్రీశైలం జీవో 98 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న లష్కర్ పోస్టుల భర్తీలో వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూఈ సందర్భంగా బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మునిస్వామి మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ నిరాశతో మరణించిన బాధితులు కూడా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, లష్కర్ నియామకాలలో నిర్వాసితులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.దాదాపు 2000 మంది ఇప్పటికే జీవో 98 కింద దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.నిర్వాసితుల హక్కులను వెంటనే అమలు చేయాలని, లేదంటే బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే

**ఆర్థిక సహాయం అందజేత**



**గండిడ్, మార్చి 30 (ప్రజా జ్యోతి):**
పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మానవత్వం చాటుతూ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న వార్వల్ గ్రామానికి చెందిన గడ్డమీది రామయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే స్పందించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఎమ్మెల్యే తరఫున రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొండమోని పెద్ద వెంకటయ్య, సలార్ నగర్ గ్రామ అధ్యక్షులు బంటు యాదయ్య, ఆంజనేయులు గౌడ్, పెద్ద వెంకటయ్య, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాలను సందర్శించండి

**పర్యాటక ప్రదేశాల్లో బస చేయండి**
**టూరిజం అభివృద్ధి ప్రమోషన్ లో భాగస్వాములకండి**
**మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంత్రి జూపల్లి లేఖ**



**కొల్లాపూర్ మార్చి 30 ప్రజా జ్యోతి**
తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.ఈ మేరకు మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు ఆయన లేక రాశారు. అసెంబ్లీలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క,మంత్రులకు స్వయంగా మంత్రి లేఖలను అందజేస్తూ పర్యాటక అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకమని చెప్పారు. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు శాసన సభ, మండలి కార్యదర్శుల కార్యాలయం ద్వారా లేఖలను పంపారు.తెలంగాణ అనాది చరిత్ర అపూర్వ వారసత్వం ప్రకృతి సౌందర్యానికి నిలయమని మంత్రి పేర్కొన్నారు. కాకతీయుల శిల్పకళ ఆధ్యాత్మిక క్షేత్రాలు నదులు జలపాతాలు అరణ్యాల అందాలు రాష్ట్ర ప్రత్యేకతను చాటుతున్నాయని తెలిపారు. గుస్సాడి నుంచి పెరిణి బతుకమ్మ నుంచి బొనాలు వరకు విస్తరించిన సాంస్కృతిక వైవిధ్యం తెలంగాణ గర్వకారణమన్నారు.ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సమీపంలోని పర్యాటక ప్రదేశాలను కనీసం రెండు రోజుల పాటు సందర్శించాలని మంత్రి కోరారు. ఆ ప్రదేశాల విశిష్టత అనుభవాలను ప్రజలకు వివరించి పర్యాటకులను ప్రోత్సహించాలని సూచించారు. దీంతో ప్రజల్లో పర్యాటకంపై ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు, పర్యటనలకు సౌలభ్యం కల్పించేందుకు హరిత హోటళ్లలో వసతి కోసం ప్రత్యేక కూపన్లు అందజేస్తామని మంత్రి తెలిపారు.తెలంగాణ పర్యాటక చారిత్రక సాంస్కృతిక విశేషాలపై సమగ్ర డిజిటల్ సమాచారం విజువల్ కంటెంట్‌ను త్వరలో ప్రజాప్రతినిధులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు,పర్యాటక రంగం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి శక్తివంతమైన సాధనమని మంత్రి పేర్కొన్నారు. ఉపాధి అవకాశాల సృష్టి, గ్రామీణ అభివృద్ధి కళాకారుల ప్రోత్సాహంలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో కూడా ప్రజాప్రతినిధుల పాత్ర ముఖ్యమని సూచించారు.ప్రజాకవి కాళోజీ నారాయణరావు చెప్పిన నా తెలంగాణ కోటి రత్నాల వీణ అనే వాక్యాన్ని ఉటంకిస్తూ రాష్ట్ర వారసత్వాన్ని ప్రపంచానికి చాటాలని మంత్రి ఆకాంక్షించారు.

# ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

**నరువ మార్చ్ 30 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతర్చేడు గ్రామంలో డబ్ల్యూ బి సి సెంటర్ ను గ్రామస్తుల ఆధ్వర్యంలో సోమవారం ఓపెనింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ అక్క మండల కోఆర్డినేటర్ ఎస్, పాల్ పాల్గొని సెంటర్ యొక్క ఉద్దేశాలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగమ్మ మాట్లాడుతూ ఓ ఎమ్ ఐ ఎఫ్ సంస్థ మన గ్రామంలో టైలరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినారు కాబట్టి సద్వినియోగము చేసుకోగలరని కోరినారు ఈ కార్యక్రమంలో ఎన్ వెంకటయ్య మార్కెట్ కమిటీ చైర్మన్, గ్రామ సంఘం అధ్యక్షురాలు ముందకోడు లక్ష్మి వివో ఏలు సురేష్ శేఖర్ జిల్లా నాయకులు వెంకటేష్ పాల్గొని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో డబ్ల్యూ డి సి సెంటర్ ఇన్చార్జి శ్రీను, హెల్త్ వర్కర్స్ వై లక్ష్మి, కళావతి జయమ్మ సల్వమ్మ నిర్మల వెంకటేశ్వరమ్మ అంజమ్మ నిర్మల అశ్విని పాల్గొన్నారు



# నారాయణపేట మున్సిపల్ కమిషనర్ మీద జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మున్సిపల్ కమిషనర్ మీద చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు స్థానిక యువకుడు శివకుమార్ , ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పట్టణంలోని హోటళ్ల మీద తీవ్ర విమర్శలు రావడంతో మున్సిపల్ కమిషనర్ వారి అధికారుల తో కలిసి హోటల్లో తనిఖీ చేయడం జరిగింది, దానికి సంబంధించి ఇప్పటివరకు దాదాపుగా ఐదారు నెలలు గడుస్తున్నా ఎన్ని హోటళ్లకు నోటీసులు జారీ చేశార ఎన్ని హోటల్లు సీజ్ చేశారు ఎంత పెనాల్టీ వేశారు అనే విషయాల మీద ఆర్టిఐ ద్వారా సమాచారం ఇవ్వాలని ఆర్టిఐ వేస్తే ఇప్పటిదాకా సమాచారం ఇవ్వకపోగా నీకేం అవసరం నీకెందుకు ఇవ్వాలని చెప్పే ఎదురు ప్రశ్నలు వేయడం జరిగిందన్నారు, కాబట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటళ్ల మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు వాటికి సంబంధించిన సమాచారం ఇవ్వమని అడిగితే ఇప్పటిదాకా ఇవ్వలేదు, కాబట్టి ప్రజల ప్రజల ప్రాణాలతో వ్యవహరిస్తున్న హోటళ్ల మీద చర్యలు తీసుకుపోగా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల మీద మున్సిపల్ కమిషనర్ మీద చర్యలు తీసుకోవాలని ఈరోజు ప్రజావాణిలో ఆయన కలెక్టర్కు ఫిర్యాదు చేశారు, అలాగే రిజిస్టర్ పోస్టు ద్వారా కూడా చేయడం జరిగిందన్నారు

# 'ఈగిల్ టీమ్' ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





## సుమారు 1200 మంది విద్యార్థుల హాజరు .

**నర్వ మార్చు 30 ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, హైదరాబాద్ ఈగిల్ టీమ్ మరియు నర్వ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నాడు నర్వ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బాలల రక్షణ మరియు మాదకద్రవ్యాల నివారణపై భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీఐ భగవంత్ రెడ్డి, హాజరై ప్రసంగించారు. నర్వ ఎస్.ఐ. ఎస్సై పబ్బతి రమేష్ గారు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో శ్రీనివాసులు, , మండల విద్య అధికారి, రామ్ రెడ్డి గారు నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీసం చెన్నయ్య ,నర్వ సర్పంచ్, హనుమంతు రెడ్డి, పాతేర్చేడ్ సర్పంచ్ లందకాడి మన్యం, పెద్దకడుమూర్ గోవింద్ లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం, మరియు గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ ఈగిల్ టీమ్ ఎస్.ఐ. సుదర్శన్ యాదవ్ గారు బాలల రక్షణ మరియు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పించారు.గ్రామాల వారీగా పాల్గొన్న విద్యార్థుల వివరాలు:మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు:

నర్వ: 350 మంది సభ్యులతో భారీ ర్యాలీ మరియు సదస్సు నిర్వహించబడింది.

పాతర్ చేడు: 250 మంది సభ్యులు పాల్గొన్నారు.

పెద్దకడ్మూర్: 300 మంది సభ్యులు హాజరయ్యారు.

కల్వాల్: 270 మంది సభ్యులు పాల్గొన్నారు.

మొత్తం నాలుగు గ్రామాల్లో కలిపి సుమారు 1170 మందికి పైగా విద్యార్థులు మరియు గ్రామస్తులు ఈ సదస్సుల్లో పాల్గొని, అధికారుల ఆధ్వర్యంలో అని గట్టిగా నినదిస్తూ ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా పోలీసులు మరియు ఈగిల్ టీమ్ సభ్యులు చేపట్టిన ఈ సామాజిక చైతన్య యాత్రను మండల ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# నారాయణపేట బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గా దామోదర్ గౌడ్ విజయం



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 30 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా దామోదర్ గౌడ్ ఆరవసారి విజయం, రాజేశ్వర్ గౌడ్ ప్యానల్ మీద దామోదర్ గౌడ్ ప్యానల్ వరుసగా ఆరోసారి విజయం , ఉపాధ్యక్షులుగా నందు నామాజీ, జనరల్ సెక్రటరీగా చెన్నారెడ్డి , జాన్ సెక్రటరీగా అమీరుద్దీన్, ఎన్నికయ్యారు ఈ సందర్భంగా దామోదర్ గౌడ్ మాట్లాడుతూ తనకు ఓటేసి గెలిపించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు, అడ్వకేట్ల సమస్యలను , పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు

# విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీసులకు న్యాయమూర్తి సత్కారం



**గద్వాల (ప్రజాజ్యోతి) మార్చి 30:**

గద్వాల పట్టణంలోని కోర్టు ఆవరణలో పోలీస్ సిబ్బందికి ఘనంగా సత్కార కార్యక్రమం ఈ కార్యక్రమానికి సోమవారం సాయంత్రం గద్వాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ సిబ్బందిని ప్రశంస పత్రాలతో సత్కరించారు. ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతంగా పూర్తి చేయడంలో పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు.న్యాయమూర్తి మాట్లాడుతూ, కోర్టు పనితీరులో శాంతి భద్రతలు కాపాడుతూ న్యాయ ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసులు చేసిన సేవలు అభినందనీయమని తెలిపారు.న్యాయ వ్యవస్థ సమర్థంగా పనిచేయాలంటే పోలీస్ శాఖ సహకారం అత్యంత అవసరమని తెలిపారు.పోలీసులు కేవలం భద్రత కల్పించడమే కాకుండా ప్రజలకు న్యాయం అందించడంలో కూడా ముఖ్య భాగస్వాములని భవిష్యత్తులో కూడా ఇలాగే కర్తవ్య నిష్ఠతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి వి. శ్రీనివాస్,అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి టి. లక్ష్మి,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డి. ఉదయ నాయక్,ఎస్పీ శ్రీనివాస్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేచల్ సంజన,అడిషనల్ ఎస్పీ శంకర్,సి.ఐలు,ఎస్సైలు మరియు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మోదుగుంట చెరువు భూములపై అక్రమాల ఆరోపణలు

## – శిఖం, బఫర్ జోన్ భూముల్లో నిర్మాణాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**మహబూబ్‌నగర్, మార్చి 30 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహబూబ్‌నగర్ పట్టణంలోని ఏనుగొండ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న మోదుగుంట చెరువు భూములపై భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని వివిధ సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు జాతీయ బిసి మహాసభ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్, ఉమ్మడి పురుషోత్తం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్‌లు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తాకు మెమొరాండం సమర్పించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం చెరువు శిఖం, ఎఫ్‌ఎటిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలోని భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపించారు. చెరువుకు సంబంధించిన సర్వే నంబర్లు 294, 292, 296, 298, 297లో సుమారు 40.2 ఎకరాలు ఉండాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుతం కేవలం ఐదు ఎకరాలకు పరిమితమైందని పేర్కొన్నారు. గతంలో పంచాయతీరాజ్ శాఖ నుంచి నీటిపారుదల శాఖకు భూముల బదిలీ సమయంలో రికార్డులు తారుమారైనట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని ఉపయోగించుకుని కొందరు పట్టాదారులు కోర్టులను ఆశ్రయించి అనుకూల తీర్పులు పొందినట్లు ఆరోపించారు. అదేవిధంగా చెరువు మధ్యలో రహదారి కోసం మట్టి నింపడంతో అది రెండు భాగాలుగా విడిపోయిందని తెలిపారు. శిఖం ప్రాంతంలో గతంలో జేజేఆర్ గార్డెన్ పేరుతో ఫంక్షన్ హాల్ నిర్మించగా, ప్రస్తుతం అక్కడే షాపింగ్ మాల్ నిర్మాణం కొనసాగుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం శిఖం భూములు, బఫర్ జోన్‌లో నిర్మాణాలు నిషేధమైనప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ప్రభావశీలులు రాజకీయ ఆశ్రయంతో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించి పట్టాలు పొందుతున్నారని ఆరోపించారు. తక్షణమే అక్రమ నిర్మాణాలను నిలిపివేసి, ఇప్పటికే నిర్మించిన వాటిని తొలగించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి చెరువు భూములను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ కుష్బూ గుప్తా, ఇరిగేషన్ అధికారులను పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించారు.

# లైసెన్స్డ్ సర్వేయర్లకు సర్టిఫికెట్లు అందజేత

మహబూబ్‌నగర్, మార్చి 30 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లాలో శిక్షణ పూర్తి చేసి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన లైసెన్స్డ్ సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రెండవ బ్యాచ్‌కు చెందిన 80 మంది అభ్యర్థులు 52 రోజుల శిక్షణతో పాటు 40 రోజుల అప్రెంటిస్ పూర్తి చేసి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా మొదటి బ్యాచ్‌లో పరీక్షలో అనుతీర్ణులై, సప్లిమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణులైన 20 మందికి కూడా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. అశోక్, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**నర్వ మార్చ్ 30 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని బీసీ వాడలో పదిహేను లక్షల నిధులతో సిసి రోడ్ పనులను తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిలి శ్రీహరి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించబడినది, ఇట్టి పనుల నిధులకు తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారి ప్రత్యేక నిధులతో ఈ పనులు ప్రారంభించబడినవని మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ తెలిపారు, గ్రామాల అభివృద్ధి కోసం మంత్రి వాకిటి శ్రీహరి తన ప్రత్యేక నిధులతో కృషి చేస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ దండు అజయ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# డ్రగ్స్ వాడితే జీవితం అంధకారం: సీఐ రాంలాల్ రాథోడ్





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 30 (ప్రజా జ్యోతి):**
99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని ఎఆర్ యం ఫంక్షన్ హాల్‌లో నేరడగం గ్రామంలో విద్యార్థులు మరియు యువతకు డ్రగ్స్ వ్యతిరేకంగా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మఖ్తల్ సీఐ రాంలాల్ రాథోడ్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై వివరిస్తూ, యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడితే జీవితం అంధకారం అవుతుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు అవగాహన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ ఎస్సై జీవన్ రెడ్డి, ఎంఈవో రిటైర్డ్ సీఐ రాములు, ఎస్సై రేవతి, మెడికల్ ఆఫీసర్ వినుత, ఉపాధ్యాయులు, యువత మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ పాటిల్**



**నాగర్ కర్నూల్ : మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**
ప్రజా వాణి లో వచ్చిన వినతులను వెంటనేపరిష్కరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్‌సింగ్ అన్నారు.సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 07 మంది ఫిర్యాదు దారులు వచ్చారు.ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని ఫిర్యాదు దారుల సమస్యలు పరిశీలించి త్వరగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.నేటి ప్రజావాణి లో భూమికి సంబంధించిన ఫిర్యాదులు 02, తగున్యాయం గురించి 05 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు.

# భూమి లేకుండా దళితులకు విముక్తి లేదు

**-కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను అమలు చేయాలి**
**-డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్**



**నాగర్ కర్నూల్ : మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**
దళితులకు నిజమైన సామాజిక న్యాయం భూమి పంపిణీ ద్వారానే సాధ్యమని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ స్పష్టం చేశారు.దళిత హక్కుల పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా రెండో మహాసభ సమావేశం మేకల లక్ష్మీనారాయణ,తప్పెట కిరణ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్ కుమార్ మాట్లాడుతూ,రాష్ట్రంలో ఇప్పటికీ వేలాది దళిత కుటుంబాలు భూమిలేక కూలి పనులపైనే ఆధారపడి జీవిస్తున్న దుర్భర పరిస్థితి కొనసాగుతోందని భూమి లేకపోవడంతో దళితులు ఆర్థికంగా మాత్రమే కాక సామాజికంగా కూడా వెనుకబడిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అసైన్డ్ భూములు పెద్దల చేతుల్లో అక్రమంగా ఉండటం,ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేదలకు అందడం లేదని తీవ్రంగా విమర్శించారు. భూమి పంపిణీ కార్యక్రమాలు సక్రమంగా అమలు కాకపోవడం వల్లనే దళితుల జీవితాల్లో మార్పు రావడం లేదని ఈ నేపథ్యంలో కోనేరు రంగారావు కమిటీ ఇచ్చిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కమిటీ స్పష్టంగా భూమి సమస్యను పరిష్కరించేందుకు మార్గదర్శకాలు ఇచ్చినా,అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు,భూ పంపిణీ వంటి పథకాలు ప్రచారానికే పరిమితమయ్యాయనఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో భూములు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండటం వల్ల దళితులకు అవకాశాలు దూరమవుతున్నాయని తెలిపారు.దళితులకు నిజమైన స్వావలంబన, గౌరవప్రదమైన జీవనం కల్పించాలంటే ప్రతి భూమిలేని దళిత కుటుంబానికి సాగు భూమి ఇవ్వాలని,అసైన్డ్ భూముల ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.భూమి సమస్యను పరిష్కరించకుండా దళిత సంక్షేమం గురించి మాట్లాడటం మోసపూరిత రాజకీయమని విమర్శించారు.ఈ అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర రెండో మహా సభలు ఏప్రిల్ 17,18 -2026 తేదీలలో వరంగల్ నగరంలో జరగనున్నాయని మహాసభకు 33 జిల్లాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎండి. ఫయాజ్,సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్.ఆనంద్ జి,రైతు సంఘం నాయకులు సూర్య శంకర్ గౌడ్,బిజ్జా శ్రీనివాసులు,రవీందర్,నరసింహ,చంద్రమౌళి,కొత్త రామస్వామి,చిన్నపాక శ్రీను,బాల పేరు,నరసింహ,గిరి ప్రసాద్,కుమార్ కృష్ణ,సురేష్, బండి శ్రీను,పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో వృద్ధాప్యదశ చివరి దశ

**-డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య**

**నాగర్ కర్నూల్ : మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలోసోమవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు బిజినపల్లి మండలకేంద్ర పరిధిలోని లూర్ధునగర్ లోని ప్రశాంత నిలయం వృద్ధాశ్రమాన్ని డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య సందర్శించారు.ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడుతూ వారి యోగ క్షేమాలను తెలుసుకుని మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా అని వివరాలు అడిగి వారిచే పాటలు పాడించి వారిని ఉత్సాహపరిచి జీవితంలో వృద్ధాప్య దశ అనేది చివరి దశ కాబట్టి అందరూ ఆహ్లాదకరంగా, సంతోషకరంగా ఉండాలన్నారు.ఏమైనా సహాయం కావాలంటే మా సంస్థ తరఫున సహకారాలు అందిస్తామని అన్నారు.అనంతరం వృద్ధులకు బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు.కార్యక్రమంలో సిస్టర్ రవికుమారి ఆశ్రమ నిర్వాహకురాలు, వృద్ధులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్టాండ్ లో సత్యసాయి చలివేంద్రం ప్రారంభం

**-గత 38 సంవత్సరాలుగా వేసవిలో చలివేంద్రం కొనసాగుంపు**
**-సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కే.బాలరాజ్**

**నాగర్ కర్నూల్ : మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో గత 38 సంవత్సరాలుగా ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికుల వేసవి కాలంలో దాహార్తి తీర్చుటకు సత్యసాయి చలివేంద్రంనుఏర్పాటు చేస్తున్నారు.అందులో భాగంగానేసోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్,ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య లుచలివెంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ బాదం రమేష్ మాట్లాడుతూ సామాజిక సేవలో సత్యసాయి సంస్థలు ముందుంటాయని సత్య సాయి సేవలను ప్రజలకు ఉపయోగపడడం హర్షించదగ్గ విషయమని అన్నారు.డిపో మేనేజర్ యాదయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాలనుండి ప్రయాణిస్తున్న భక్తులకు వేసవిలో చలివేంద్రం ప్రయాణికుల దాహార్తిని తీరుస్తుందని, సత్యసాయి సేవా సమితి సేవలు ప్రయాణికులు ఉపయోగకరమని అన్నారు.సత్య సాయి సేవా సమితి కన్వీనర్ కే.బాలరాజ్ మాట్లాడుతూ పట్టణంలోని తొమ్మిది జోన్ల సత్యసాయి భక్తులచే నేటి నుండి జూన్ నెల వరకు ప్రతిరోజు కుండలలో ఉంచిన చల్లని మినరల్ శుద్ధి నీటిని ఉదయం నుండి సాయంత్రం వరకు చలివేంద్రంలో సాయి భక్తులచే ప్రయాణికులకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు హకీం విశ్వ ప్రసాద్,ట్రస్ట్ కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,పట్టణంలోని సత్యసాయి తొమ్మిది జోన్ల బాధ్యులు,సత్యసాయియువత,మహిళ,భజన మండలి కన్వీనర్లు,బాల వికాస్ గురువులు,సత్యసాయి భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఆహార కేంద్రాల్లో తనిఖీలు పెంచాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల మార్చి 30(ప్రజా జ్యోతి ప్రతినిధి)** :జిల్లాలోని హోటల్స్,రెస్టారెంట్స్,తదితర ఆహార కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఆహార పదార్థాలు మంచిగా ఉన్నాయో,లేదో తరచూ తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.సోమవారం ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.గ్రామస్థాయిలో ఉండే హోటల్స్ సైతం సంబంధిత గ్రామ పంచాయతీ,ఫుడ్ సేఫ్టీ విభాగం నుంచి హోటల్స్ నిర్వహించేందుకు అనుమతులు తీసుకోవడం,రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి చేయాలన్నారు.జిల్లాలోని హోటల్స్ లో ఆహారాన్ని తయారు చేసేందుకు వినియోగించే నూనెలు,ఇతర సరుకులు నాణ్యతతో ఉన్నాయో లేదో సంబంధిత అధికారులు తరచు పరిశీలించాలన్నారు. ఆహార కేంద్రాల వంట గదులు,పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు.అక్కడ వినియోగించే పాత్రలు,నీళ్లు శుభ్రంగా లేకుంటే ఆహారం కల్తీ అయ్యే ప్రమాదం ఉన్నందున సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు.వంట చేసే మాస్టర్లు,ఇతర సిబ్బంది నిబంధనల ప్రకారం జాగ్రత్తలు పాటిస్తూ శుచి,శుభ్రతతో వంటలు చేసేలా ఆదేశించాలన్నారు.ఒక నెలలో హోటల్స్ నుంచి సేకరించిన ఆహార



పదార్థాల శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించి రిపోర్టును ఎప్పటికప్పుడు తమకు పంపించాలన్నారు.హోటల్ ల యజమానులు నిబంధనల ప్రకారం ఆయా ఆహార కేంద్రాలను నిర్వహించాలని,కల్తీ ఆహార పదార్థాలను విక్రయించే యాజమాన్యాలపై కేసులు బుక్ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన్ 2026

**చిన్నంబావి, మార్చి 30 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని ప్రశిక్షణా శిబిరంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భరత్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నరేందర్ రావు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వనపర్తి,నాగర్‌కర్నూల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఇలాంటి శిక్షణా శిబిరాలు కీలకమని పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతం ప్రకారం సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు మాటల్లో మాత్రమే కాకుండా ప్రజల మధ్య పనిచేసి అమలు చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణకు ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ముందుండాలని నాయకులు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు ముఖ్యపాత్ర పోషించాలని పేర్కొన్నారు.శిక్షణా తరగతులలో భాగంగా పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, కార్యాచరణ విధానం, సోషల్ మీడియా వినియోగం, ఎన్నికల వ్యూహాలు, ప్రజలతో అనుసంధానం వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ శిబిరం కార్యకర్తలకు ఎంతో



ఉపయోగకరంగా మారిందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, వనపర్తి ఓబీసీ మోర్చా కార్యదర్శి మేకల చెన్నయ్య, సత్యరెడ్డి,సుగుణమ్మ, కేతురు బుడ్డన్న, జైలాల్, శివుడు, గణేష్ రెడ్డి, సంపత్ కుమార్, సాయి ప్రణీత్ గౌడ్, జింకల కిరణ్, దాసరి నారాయణ, వెంకటయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక బిజెపి నాయకులు సమన్వయంతో పనిచేసి శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఎంపి అరుణమ్మ మంజూరు చేసిన సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన.. సర్పంచ్ లింగప్ప.. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి

**కృష్ణ (ప్రజా జ్యోతి) మార్చ్ 30/2026/**
క్రిష్ణ మండలం తంగిడిలో ఇటీవల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ గారు ఎదీ+ =ావీ జీ నిధుల ద్వారా మంజూరు చేసిన 5 లక్షల రూపాయలు సీసీ రోడ్డు ను కుర్వ వాడలో 120 మీటర్లు పనిని ప్రతేక పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి,మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప గారు పార్లమెంట్ సభ్యురాలగా ఎన్నికైన 2 సంవత్సరాలల్లో మన నియోజకవర్గనికి అనేక అభివృద్ధి కార్యక్రమం లకు పెద్ద ఎత్తున నిద్దులు తెచ్చిన ఘనత అరుణమ్మ ది అని భవిష్యత్



లో క్రిష్ణ మండలానికి మరి నిధులు వస్తాయని అన్నారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ కీర్లింగ,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్రాములు,మక్తల్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ గుంతల్ హన్మంత్రాయ, జెంసేర్ నర్సింగప్ప, కంప్లి రాజు, బూత్ అధ్యక్షులు నర్సింగ, వార్డు సభ్యులు హన్మంతి బీరప్ప, వడ్డె చిన్నప్ప, ఛిగనూర్ మల్లప్ప, అలంపల్లి జుక్కప్ప,రవిగౌడ, బసవలింగ,, మల్లిఖార్జున,
35

## పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**- బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం**
**- పోలీసుల కృషిని అభినందించిన ఎస్పీ జానకి**



మహబూబ్‌నగర్, మార్చి 30 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో గౌరవ న్యాయస్థానం సోమవారం తుదితీర్పు వెలువరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు జరిమానా విధించగా, ఇతర ఇద్దరు నిందితులకు కూడా కఠిన కారాగార శిక్షలు విధించింది. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం మంజూరు చేసింది. ఈ కేసును మహబూబ్‌నగర్ పోక్సో ప్రత్యేక కోర్టు జడ్జి తమన్ రాజరాజేశ్వరి విచారించి శిక్షను ఖరారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను అభినందించారు. ప్రాథమిక దర్యాప్తు నిర్వహించిన సీఐ వీరస్వామి, ప్రస్తుతం జడ్చర్ల ఎస్‌హెచ్‌ఓగా ఉన్న ఇన్స్పెక్టర్ కమలాకర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. జాన్, కోర్టు లైజన్ అధికారులు ఏఎస్ఐ బాలకృష్ణ, పీసీలు శంకర్, రహీమ్, కృష్ణయ్య, సీడీవో హెచ్‌సీ రాములు, సమన్లు అందజేసిన పీసీ యాదయ్యలను ప్రత్యేకంగా ప్రశంసించారు.
ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల సమర్పణ వల్లనే నిందితులకు కఠిన శిక్ష పడిందని ఎస్పీ తెలిపారు. పిల్లల భద్రతపై పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## పెద్ద కొత్తపల్లి కోళ్ల ఫారంలో 4.500 కోళ్లు మృతి



**కొల్లాపూర్ మార్చి 30 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ నియోజక వర్గం పెద్ద పెద్దపల్లి మండల కేంద్రంలో ఉన్న కోళ్ల ఫారం లో 4.500 కోళ్లు మృతి, యజమాని తాళ్ల వెంకటస్వామి కోళ్ల ఫారం లో నాలుగు రోజుల్లో 4.500 కోళ్లు మృతి చెందాయి. దీంతో యజమానికి. రూ.10.50 లక్షల భారీ నష్టం. అధికారులు సరైన మార్గదర్శకాలు ఇవ్వడం లేదని తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోళ్ల యజమాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కొల్లపు వచ్చే వ్యాధులపై అవగాహన సదస్సు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకొని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోళ్ల యజమాని ప్రభుత్వాన్ని కోరారు. ఇలా నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో చాలా చోట్ల కోళ్ల యజమానులకు ఎండాకాలంలో జరుగుతున్న సమస్య. వీటి పైన ప్రభుత్వం దృష్టి పెట్టి కోళ్ల యజమానులకు నష్టపరిహారాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కొనియాడారు.

## కృష్ణానది వంతెనపై నుంచి దూకి యువకుడు ఆత్మహత్య



**కృష్ణ (ప్రజా జ్యోతి) మార్చు/30/2026/**
కృష్ణ మండల పరిధిలోని గుండె బల్లూర్ గ్రామ శివారులో విషాద సంఘటన చోటుచేసుకుంది. వాసునగర్ క్యాంపుకు చెందిన నాగరాజు కృష్ణానది వంతెనపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని ఏఎస్ఐ యాదయ్య వెల్లడించారు.ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉండగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. స్థానికుల్లో ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.

# 40 ఫీట్ల రోడ్డుకు ప్లాట్లు కొన్న వారికి షాక్...

**నిబంధనల ఉల్లంఘనతో వెంచర్ వివాదం**
**జాతీయ రహదారి అనుమతులు లేకుండానే వెంచర్...**
**కొనుగోలుదారులు మోసపోయారా?**



జడ్చర్ల, మార్చి 30, ప్రజా జ్యోతి

జడ్చర్ల మండలం గంగాపురం గ్రామ పరిధిలో, పట్టణానికి అతి సమీపంలో జాతీయ రహదారి--167కు ఆనుకుని ఏర్పాటైన ఓ రియల్ ఎస్టేట్ వెంచర్ ప్రస్తుతం తీవ్ర వివాదానికి దారి తీస్తోంది. సర్వే నెంబర్ 601లో సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ వెంచర్‌లో “40 ఫీట్ల రోడ్డుతో ప్లాట్లు” అంటూ భారీ ప్రచారం చేసి కొనుగోలుదారులను ఆకర్షించగా, ఇప్పుడు అదే అంశం వారి కోసం పెద్ద సమస్యగా మారింది. వెంచర్ అభివృద్ధిదారులు జాతీయ రహదారికి నేరుగా కనెక్టివిటీ ఉన్నట్టు చూపించి, అధిక ధరలకు ప్లాట్లు విక్రయించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానీ నేషనల్ హైవే నిబంధనల ప్రకారం, హైవేకు అనుసంధానం కలిగిన ఏ రహదారి లేదా వెంచర్‌కు కేంద్ర రహదారి రవాణా మంత్రిత్వ శాఖ అనుమతులు తప్పనిసరి. ఈ ముఖ్యమైన నిబంధనలను పక్కనపెట్టి, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారంతో వెంచర్‌కు అనుమతులు మంజూరు చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మహబూబ్నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా ఇచ్చిన అనుమతుల్లో జాతీయ రహదారి కనెక్షన్ విషయాన్ని సరైన విధంగా వెల్లడించకపోవడం, లేదా దాన్ని దాచిపెట్టడం వంటి అంశాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి విభాగం అధికారులు రంగంలోకి దిగగా, సంబంధిత వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. జాతీయ రహదారి ఏఈఈ కృష్ణ కౌశిక్ కుమార్ ప్రకారం, వెంచర్ యాజమాన్యం స్వయంగా 40 ఫీట్ల రహదారిని మూసివేస్తామని తెలిపినా, నిబంధనల ఉల్లంఘనపై త్వరలో కఠిన చర్యలు తీసుకునే అవకాశముందని స్పష్టం చేశారు. అయితే ఈ రహదారి మూసివేత జరిగితే, ఇప్పటికే ఆ రోడ్డుకు అధిక ధరలు చెల్లించి ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ఈ పరిణామాలు స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారాయి. వెంచర్ కొనుగోలుదారులు తమ పెట్టుబడులు సురక్షితమా అనే సందేహంలో ఉండగా, రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా, ప్రభుత్వ అనుమతులు పొందిన ప్రాజెక్ట్ అనే నమ్మకంతో ముందుకు వచ్చిన కొనుగోలుదారులు ఇప్పుడు మోసపోయిన భావనతో ఉన్నారు. ఈ వ్యవహారంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, అసలు అనుమతుల ప్రక్రియలో ఎక్కడ లోపాలు జరిగాయో విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బాధిత కొనుగోలుదారులకు న్యాయం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# శ్రీశైలం కుడి జల విద్యుత్ కేంద్రం వద్ద విద్యుత్ ఉత్పత్తిని వెంటనే ఆపాలి

## శ్రీశైలం డ్యాం వద్దకు కొల్లాపూర్ నియోజకవర్గ రైతులు ప్రజలు

**కొల్లాపూర్ మార్చి 30 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గం లో ఉన్న 5 మండల గ్రామాల రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున మంగళవారం రోజు శ్రీశైలం గుడి జల విద్యుత్ కేంద్రం వద్దకు చేరుకోవాలని కొల్లాపూర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం రోజు

తేదీ:- 31-03-2026

స్థలం:- శ్రీశైలం డ్యాం బ్రహ్మగిరి మండలం దగ్గరికి కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు చేరుకోవాలని జిల్లా పర్యటక శాఖ అధికారి కలవరాల నరసింహ మనవి.సమయం:- ఉదయం11:00లకు

ఈ కార్యక్రమానికి

రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డితో పాల్గొంటారు.కావున కొల్లాపూర్ నియోజకవర్గ అన్ని మండలాల నుండి రైతులు ప్రజలు పెద్ద ఎత్తున శ్రీశైలం డ్యాం వద్దకు రావలసిందిగా మనవి చేస్తున్నాం.శ్రీశైలం కుడి జల విద్యుత్ కేంద్రం వద్ద విద్యుత్ ఉత్పత్తితో

త్రాగునీరు. సాగునీటికి ఆటంకం ఏర్పడుతుంది,

విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఏపీ జెన్కో ఉన్నతాధికారులకు




గతంలో విన్నవించడం జరిగింది.కావున మళ్లీ విద్యుత్ ఉత్పత్తి కొనసాగిస్తున్నారు,దీనితో త్రాగునీరు సాగునీటికి చాలా ఇబ్బందులు ఏర్పడడం జరుగుతుంది. కొల్లాపూర్ నియోజక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పర్యటక శాఖ అధికారి కలవరాల్ల నరసింహ వివరించారు.

# పోడు భూముల పట్టాలు పదిమందికి ఫారెస్ట్ అధికారులు ఒత్తిడి చేయడంతో తమ భూముల మీద వ్యవసాయం చేయనివ్వడం లేదు

**కొల్లాపూర్ మార్చి 30 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల కేంద్రంలో అమరగిరి గ్రామంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఎస్ అశోక్ సోమవారం రోజు జిల్లా కమిటీ నాయకులు ఎం తిరుపతి నాయక్ శ్రీను నాయక్ ఆ గ్రామాన్ని సందర్శిస్తూ గ్రామ సమస్యలను గ్రామ యువకులతో చెంచు మహిళలతో అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ త్రాగడానికి మంచినీటి సమస్య ఉందని వాడుకోవడానికి చాలా తీవ్రమైన సమస్య ఉందని ఆ మహిళలు వాపోతున్నారు స్నానం చేయాలన్న బట్టలు ఉతుకోవాలన్న కృష్ణా నదికి వెళ్లాల్సి వస్తుందని ఒకవేళ కాలుజారి కిందపడిన నదిలో పడాల్సిందే అని మహిళలు వాపోతున్నారు. అదేవిధంగా కొల్లాపూర్ కి వెళ్లాలంటే రోడ్డు సమస్య చాలా తీవ్రంగా ఉందని వెంటనే ఆ గ్రామానికి ఈ రాష్ట్ర మంత్రివర్యులు రోడ్డు సమస్యను పరిష్కరించి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు చెంచులు చెంచు మహిళలు అనారోగ్యానికి గురైతే ప్రైవేటు వెహికల్స్ లో వెళ్లాల్సి వస్తుందని ఆ సందర్భంగా వెహికిల్స్ కూడా విపరీతమైన కిరాయి అడుగుతుంటారని మహిళలు వాపోతున్నారు అదేవిధంగా ఆ గ్రామంలో ఇందిర ఇండ్లు 65 కుటుంబాలకు గాను 16 మందికి మాత్రమే మంజూరైనవి కానీ ఇప్పటివరకు ఎలాంటి బేస్మెంట్లు లేవు మంజూరు పత్రాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం జరిగిందని ఆ మహిళలు ఆవేదన చెందుతున్నారు ఆర్థికపరంగా లేనటువంటి వాళ్ళం ఇండ్లు ఎలా నిర్మించుకుంటామని ప్రభుత్వమే నిర్మాణం చేసి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధి హామీ పథకం జనరల్ క్రింద కల్పివేయడంతో ఉపాధి కోల్పోవడం జరిగిందని మహిళలు తమ ఆవేదన చెందుతున్నారు.పోడు భూముల సమస్యలు గతంలో 6 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడం జరిగింది ఫారెస్ట్ అధికారులు ఒత్తిడి చేయడంతో తమ భూముల మీద వ్యవసాయం చేయనివ్వకుండా అడ్డుపడుతున్నానని తమ ఆవేదనలు చెబుతున్నారు. ఐ టి డి ఏ నుంచి ఎలాంటి సహాయం సహకారం లేవని ఈజీఎస్ నుంచి గతంలో పనిచేసిన డబ్బులు సరైన సమయంలో రావడం లేదని ఆవేదన చెందుతున్నారు, ఇప్పటికైనా నెలకొన్న చెంచుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సునీతమ కమిటీని వేయడం మంచిది. గ్రామ అధ్యక్షుడిగా భరత్ కార్యదర్శిగా కుమార్ ఉపాధ్యక్షులుగా అంకన్న సహాయ కార్యదర్శిగా మల్లయ్య కమిటీ సభ్యులుగా 6 మందితో వేయడం జరిగింది పనుల సమస్యలను పరిష్కరించాలని. కార్యక్రమంలో చెంచు మహిళలు ఉన్నారు.



# విశ్రాంత ఉద్యోగులు సమాజసేవలో భాగం కావాలి

గద్వాల టౌన్ మార్చ్ 30

ప్రభుత్వ ఉద్యోగుల జీవితంలో బదిలీలు, ఉద్యోగ విరమణలు సర్వసాధారణమని విశ్రాంత ఉద్యోగులు తమ శేష జీవితంలో కొంత సమయాన్ని సమాజ సేవకు కేటాయించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. జిల్లా యువజన క్రీడల అధికారిగా పనిచేసి పదవి విరమణ పొందుతున్న డివైఎస్ఓ కృష్ణయ్య ను సోమవారం ఐడిఓసి



సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణయ్య తన ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేశారని, భవిష్యత్తులో జిల్లా అధికార యంత్రాంగానికి ఆయన సేవలు అవసరమైతే వినియోగించుకుంటామన్నారు. కృష్ణయ్య శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, ఆరోగ్యంగా జీవించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం కృష్ణయ్యను జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.